ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 30-01-2026 సంపుటి : 1 సంచిక :222 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం..

## 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం...!!

- పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్
- ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం
- టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది
- డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది
- నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది

2లో



**అమరావతి :** ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసింది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు

## పేదరికం నుంచి 25 కోట్ల మందికి...

# విముక్తి..!!

**100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించాం...**

**ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నాం**

- వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చాం...
- వ్యవసాయ మోలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నాం..
- గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చాం
- వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం...
- ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది
- భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోంది
- ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించాం..
- సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం..
- ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం
- మన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పింది
- భారత్‌పై దాడి చేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూసింది
- భారతదేశ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు.

**దిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మోలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ

..2వ పేజీలో



## అజిత్ పవార్ మృతిపై...

## కేబినెట్ సంతాపం..!!

**అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి**

**అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం..**

**అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



**అమరావతి :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్(66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల

..2వ పేజీలో

## గగనతలంలో...

# పెను..'విషాదం'..!!

**విమాన ప్రమాదం..!!**





**అజిత్ పవార్‌ను ఎలా గుర్తుపట్టారంటే..**

- ప్రమాదం జరిగిన తర్వాత నాలుగైదు పేలుడు శబ్దాలు వినిపించాయి
- కళ్లద్దాలు, వాచీ చూసి ప్రమాదానికి గురైంది అజిత్ పవార్ అని గుర్తింపు
- ప్రమాదం మా కళ్ల ముందే జరిగింది...
- విమానం ఉన్నట్టుండి కిందకు వస్తుంటే అది కూలిపోయేలా ఉందని అనిపించింది
- ఆ సమయంలో విమానం నుంచి శబ్దం కూడా చాలా భిన్నంగా వచ్చింది
- భారీ పేలుడు శబ్దం వచ్చి పెద్దఎత్తున మంటలు చెలరేగాయి
- ఆ తర్వాత కూడా నాలుగైదు సార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి
- ప్రమాద తీవ్రతకు రెండు మృతదేహాలు బయటకు ఎగిరిపడినట్లుగా అనిపించింది
- గాగుల్స్, చేతివాచీతో అజిత్ పవార్‌ను గుర్తించి బయటకు లాగాం..
- ఈ ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది... ప్రత్యక్ష సాక్షులు వెల్లడి

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదానికి సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత నాలుగైదు పేలుడు శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కళ్లద్దాలు, వాచీ చూసి ప్రమాదానికి గురైంది అజిత్ పవార్ అని తాము గుర్తించినట్లు తెలిపారు. "ప్రమాదం మా కళ్ల ముందే జరిగింది. విమానం ఉన్నట్టుండి కిందకు వస్తుంటే అది కూలిపోయేలా ఉందని అనిపించింది. ఆ సమయంలో విమానం నుంచి శబ్దం కూడా చాలా భిన్నంగా వచ్చింది. చూస్తుండగానే ఒక్కసారిగా కిందపడింది. భారీ పేలుడు శబ్దం వచ్చి పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఆ తర్వాత కూడా నాలుగైదు సార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. అవి

..2వ పేజీలో

## ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కి యత్నించి..

# రాయిని ఢీకొట్టి..

**మహారాష్ట్రలో పెను విషాదం చోటుచేసుకుంది**

- పైలట్ రెండుసార్లు విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు ప్రయత్నం
- విమానం ఓ బండరాయిని ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది
- విమాన ప్రమాదంలో పవార్‌తో పాటు మరో నలుగురు సిబ్బంది మృతి
- కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న క్రమంలో విమానం నియంత్రణ కోల్పోయింది
- ఓ బండరాయిని ఢీకొట్టడంతో విమానం నుంచి భారీగా మంటలు చెలరేగాయి

# బిజెపి అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక





**నరసరావుపేట, జనవరి 29 గాయత్రి వార్తలు: రిపోర్టర్ : నాగేశ్వరరావు ఎం**
పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నరసరావుపేట పట్టణ బిజెపి సీనియర్ నాయకులు మేళం మధుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ అధ్యక్షతన ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ బిజెపి పార్టీ ఆఫీసులో నియామక పత్రాన్ని మేళం మధు బాబు కి అందజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మేళం మధుబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు ముందుగా రాష్ట్ర పార్టీకి ధన్యవాదాలు తెలుపుతూ పలనాడు జిల్లాలో ఉన్న ఎస్సీల అందరికీ నా ఛాయాశక్తుల న్యాయ పరమైన సహకారాలు అందిస్తానని పార్టీలో నాయకులను కార్యకర్తలను అందర్నీ కలుపుకొని పోతానని పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెనుముల నాగేశ్వరరావు సీనియర్ నాయకులు ఆలేటి సజ్జనియేలు దర్శి విజయకుమార్ గుడిపూడి రమేష్ ఎస్ లాలి బాబు ఎన్ ఆదాం నేలటూరు ఆనంద్ జై కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న పట్ల ఆదిత్య కట్ట సుబ్బారావు విజయభాస్కర్ రెడ్డి జిల్లా కార్యదర్శి జాన్ బాబు

## గగనతలంలో పెను..'విషాదం"..!!

**(మొదటిపేజి తరువాయి)** విని చాలామంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. అందులోని వ్యక్తులను బయటకు లాగేందుకు ప్రయత్నించాం. ప్రమాద తీవ్రతకు రెండు మృతదేహాలు బయటకు ఎగిరిపడినట్లుగా అనిపించింది. గాగుల్స్, చేతివాచీతో అజిత్ పవార్‌ను గుర్తించి





బయటకు లాగాం. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది. ఈ ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచి వేసింది" అని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ ఘటనపై డీజీసీఏ అధికారులు స్పందించారు. "ఇది టేబుల్ టాప్ రన్‌వే (ఎత్తైన కొండల ప్రాంతాల్లో ఉండే). విమానం ల్యాండ్ అయ్యేందుకు ప్రయత్నిస్తుండగా రన్‌వే స్టార్టింగ్ పాయింట్‌లో ఇది కుప్పకూలింది'' అని వెల్లడించారు. అజిత్ పవార్ తన రాజకీయ జీవితంలో 8 సార్లు బారామతి నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించారు. ఇప్పుడు ఇదే ప్రాంతంలో విమాన ప్రమాదంలో ఆయన కన్నుమూయడం నియోజకవర్గ ప్రజలను శోకసంద్రంలోకి నెట్టేసింది. అజిత్‌ను కడసారి చూసేందుకు మృతదేహాన్ని తరలించిన ఆసుపత్రికి అభిమానులు, పార్టీ కార్యకర్తలు పోటెత్తారు.

## పేదరికం నుంచి 25 కోట్ల మందికి విముక్తి..!!

**(మొదటిపేజి తరువాయి)** ప్రాధాన్యమని వెల్లడించారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. గతేడాది నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం మన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారత్‌పై దాడి చేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఈ ఆపరేషన్ తర్వాత డిఫెన్స్ ఎగుమతులు రికార్డు స్థాయిలో పెరిగినట్లు వెల్లడించారు.

## ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం.. 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం...!!

**(మొదటిపేజి తరువాయి)** గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి




సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు

# గగనతలంలో పెనువిషాదాలు..!!

## విమాన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రముఖులు వీరే

**దిల్లీ:** భారత్‌లో ఇప్పటివరకు జరిగిన విమాన ప్రమాదాల్లో ఎందరో ప్రముఖులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా బుధవారం ఉదయం మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతిలో కుప్పకూలడంతో ఆయన దుర్మరణం చెందారు. ఈ మహారాష్ట్ర కీలక నేత హఠాన్మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం..** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గతేడాది జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ మరణిం చారు. 2016 నుంచి 2021 వరకు రెండుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయపడ్డారు. అలాగే ఆ విమానం ఒక హాస్టల్‌పై కూలడంతో మరో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

**పైలట్ల తప్పిదం.. మీ బాబా విమానం క్రాష్..** మీ జహంగీర్ బాబా భారత అణు కార్యక్రమ పితామహుడు. ఆయన మన దేశానికి చెందిన విశ్వవిఖ్యాత అణు భౌతిక శాస్త్రవేత్త. 1966 జనవరి 24న మీ బాబా ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా 101 విమానం స్విట్జర్లాండ్‌లోని స్విస్ ఆల్ప్స్ పర్వతాల్లో ఉన్న మోంట్ బ్లాంక్ శిఖరంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆయన మరణించారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) విభాగంతో విమాన పైలట్లు సరిగ్గా కమ్యూనికేట్ చేసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అనంతరం చేపట్టిన దర్యాప్తులో వెల్లడైంది.

**సంజయ్‌గాంధీ ఏరోబాటిక్స్ చేస్తుండగా..** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలోనే చనిపోయారు. ఆయనకు 1976లో పైలట్ లైసెన్స్ వచ్చింది. 1980 జూన్ 23న దిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం సమీపంలో దిల్లీ ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన విమానంలో సంజయ్ గాంధీ ఏరోబాటిక్స్ చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయారు. ఫలితంగా విమానం కూలడంతో సంజయ్ గాంధీ చనిపోయారు.

**వాతావరణం అనుకూలించక కూలిన సింధియా విమానం..** కాంగ్రెస్ సీనియర్ నేత మాధవ్‌రావ్ సింధియా గతంలో విమానయాన శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన కూడా విమాన ప్రమాదంలోనే ప్రాణాలు కోల్పోయారు. 2001 సెప్టెంబరు 30న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగే ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు మాధవ్‌రావ్ బయలుదేరారు. విమానం మార్గమధ్యంలో ఉండగా వాతావరణం ప్రతికూలంగా మారింది. దీంతో 10 సీటర్ ప్రైవేటు విమానం ఉత్తరప్రదేశ్‌లోని మణిపురి సమీపంలో



కూలిపోవడంతో ఆయన మరణించారు.

**హెలికాప్టర్ కూలడంతో జీఎంసీ బాలయోగి మృతి..** అప్పటి లోక్‌సభ స్పీకర్, తెదేపా నేత జీఎంసీ బాలయోగి 2002 మార్చి 3న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. ఆయన ఒక ప్రైవేటు హెలికాప్టర్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి బయలుదేరారు. కృష్ణా జిల్లా కైకలూరు సమీపంలోని ఓ చెరువు వద్ద హెలికాప్టర్ కూలిపోవడంతో చనిపోయారు.

**సైప్రియన్ సంగ్మా, మరో 9 మందికి ఏమైందంటే..** ఆనాటి మేఘాలయ రాష్ట్ర మంత్రి సైప్రియన్ సంగ్మా, మరో 9 మంది పవన్ హాన్స్ హెలికాప్టర్‌లో అస్సాంలోని గువాహటి నుంచి మేఘాలయలోని షిల్లాంగ్‌కు బయలుదేరారు. షిల్లాంగ్ శివార్లలోని బారాపానీ సరస్సు సమీపంలో హెలికాప్టర్ కూలిపోయి మరణించారు. షిల్లాంగ్‌కు కేవలం 20 కిలోమీటర్ల దూరంలో 2004 సెప్టెంబరు 22న ఈ ప్రమాదం జరిగింది.

**సింగిల్ ఇంజిన్ విమానం కూలడంతో.. సౌందర్య**
సినిమా హీరోయిన్ సౌందర్య 2004 ఏప్రిల్ 17న జరిగిన గగనతల ప్రమాదంలో చనిపోయారు. సింగిల్ ఇంజిన్ కలిగిన సెస్నా-180 విమానంలో బెంగళూరులోని జక్కూర్ ఎయిర్‌ఫీల్డ్ నుంచి తెలంగాణలోని కరీంనగర్‌కు సౌందర్య బయలుదేరారు. ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కూలిపోయింది. దీంతో అందులోని సౌందర్య సహా నలుగురు ప్రయాణికులు చనిపోయారు. ఆ సమయానికి సౌందర్య వయసు 32 ఏళ్లు. ఆమె గర్భిణిగా ఉన్నారు.

**ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జిందాల్..** విమాన ప్రమాదంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జిందాల్ మరణించారు. అప్పట్లో హరియాణా రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆయన, 2005 మార్చి 31న మరో మంత్రి సురేందర్ సింగ్‌తో కలిసి హెలికాప్టర్‌లో దిల్లీ నుంచి చండీగఢ్‌కు బయలుదేరారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్ సమీపంలో ఈ హెలికాప్టర్ కూలింది. ఈ ప్రమాదంలో ఓం ప్రకాశ్ జిందాల్, సురేందర్ సింగ్ చనిపోయారు.

**అరుణాచల్‌ప్రదేశ్ సీఎం దోర్జీ ఖండు కూడా..** 2011 ఏప్రిల్ 30న అప్పటి అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు, మరో నలుగురు హెలికాప్టర్‌లో తవాంగ్ నుంచి ఇటానగర్‌కు బయలుదేరారు. రాష్ట్రంలోని వెస్ట్ కామెంగ్ జిల్లాలోకి ప్రవేశించగానే హెలికాప్టర్ అదుపుతప్పి కూలిపోయింది. దీంతో అందులోని వారంతా చనిపోయారు.

**తొలి సీడీఎస్ బిపిన్ రావత్, మరో 11 మంది..** దేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ 2021 డిసెంబరు 8న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. బిపిన్ రావత్, ఆయన భార్య, మరో 11 మంది హెలికాప్టర్‌లో తమిళనాడులోని సూలూర్ నుంచి వెల్లింగ్టన్‌కు బయలుదేరారు. అనంతరం తమిళనాడులోని కూనూర్ సమీపంలో హెలికాప్టర్ కూలిపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్నవారంతా ప్రాణాలు కోల్పోయారు.

**నల్లమల అడవుల్లో వైఎస్సార్..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. 2009 సెప్టెంబరు 2న బెల్ 430 హెలికాప్టర్‌లో ఆయన బయలుదేరారు. ఈ హెలికాప్టర్ నల్లమల అడవుల్లోకి ప్రవేశించగానే వాతావరణం ప్రతికూలంగా మారింది. దీంతో హెలికాప్టర్ అదుపుతప్పి అడవుల్లోనే కుప్పకూలింది.

## అజిత్ పవార్ మృతిపై... కేబినెట్ సంతాపం..!!

**(మొదటిపేజి తరువాయి)** విచారం వ్యక్తం చేశారు.

**అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం..** 'ఈరోజు ఉదయం విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ హఠాత్తుగా మరణించడం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. తీవ్ర బాధకు గురిచేసింది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అందులో పేర్కొన్నారు.

**అజిత్ పవార్ మృతిపై కేబినెట్ సంతాపం..** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం వ్యక్తం చేసింది. మంత్రి మండలి సమావేశం ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్?తో సహా ఐదుగురు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అజిత్ పవార్‌తో తనకు ఉన్న పరిచయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్?సీపీ అధ్యక్షుడు, ఎన్?డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజాసేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్?కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దు:ఖ సమయంలో అజిత్ పవార్? కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**అజిత్ పవార్ మృతిపై పీవీఎన్ మాధవ్ విచారం..** అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందడంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హృదయ విదారక ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు ధైర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు.

**అజిత్ పవార్ మృతికి రామ్మోహన్ సంతాపం..** అజిత్ పవార్ మృతికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందడం అత్యంత విషాదకరమని తెలిపారు. ఈ ఘటనతో ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, అలాగే ఈ నష్టంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాజీవితంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలవాలని, ఈ కఠిన సమయంలో శోకతప్తులైన కుటుంబానికి, అభిమానులకు ధైర్యం, బలం కలగాలని రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.

**రాజకీయాల్లో కీలక నేత పవార్..** మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ అత్యంత ప్రభావవంతమైన నేత. అనేక పర్యాయాలు ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా పనిచేశారు. మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ఈ విషాద వార్త నేపథ్యంలో మహారాష్ట్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ భేటీ..

### కీలక అంశాలపై చర్చ

**కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌తో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్?ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.**

**న్యూఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు పవన్. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో



సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక - 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. కాగా.. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. ఈరోజు సాయంత్రం 5 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో ఆకట్టుకున్న లోహ విహంగ విన్యాసాలు

**హైదరాబాద్:** బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పౌరవిమానయాన శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 31 వరకు ఇది కొనసాగనుంది. వివిధ దేశాలు, సంస్థలకు చెందిన



విభిన్న రకాల విమానాలు, హెలికాప్టర్లు, పోర్టబుల్ ఫ్లయిట్లు, వాణిజ్య విమానాలు వైమానిక ప్రదర్శనలో చేస్తున్న విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి

# పల్నాడులో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది: వైసీపీ నేతలు

కారంపూడి జనవరి 29
గాయత్రి వార్తలు

పల్నాడులో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య అన్నారు. గురువారం కారంపూడి పట్టణంలోని పల్నాటి వీర్లల అంకాలమ్మ తల్లి దేవాలయం లో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, తమ సోదరుడు వెంకటరామిరెడ్డి కి బెయిల్ మంజూరు కావాలంటూ వైసిపి నేతలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం, గుండ్లపాడులో ఇటీవల జరిగిన జంట హత్య కేసులో ఎలాంటి



సంబంధం లేకపోయినా.. కక్ష సాధింపులతోనే.. కూటమి ప్రభుత్వం పకడ్బందీగా కేసులు పెట్టి జైలు పాలు చేశారంటూ ఆరోపించారు. ఈరోజుకి అక్రమంగా కేసు బనాయించి 50 రోజులు జైలు లో ఉంచారన్నారు. కేవలం అక్రమంగా కేసు బనాయించి తమ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ నాయకులు పైన ఎన్ని కేసు పెడితే అంత ఉత్సాహంగా కార్యకర్తలు పనిచేస్తారని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. 2029లో ఆంధ్రప్రదేశ్ లో వైసిపి పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు అక్బర్, చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ, బొగ్గవరపు నాగరాజు, సయ్యద్ జిలాని, మరి శేషయ్య, గుండెబోయిన శివ, షేక్ మస్తాన్, బొంకూరి శివ నాగేశ్వరరావు, కిల్లా కాశి, కిల్లా రత్నకుమారి, బత్తులు భైరాగి, స్కైలాబు, వాలంటరీ ప్రసాద్ వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

# కొండవీడు వైభవం చూదము రారండి

గాయత్రి వార్తలు



ఫిబ్రవరి 7, 8 తేదీల్లో ఘనంగా కొండవీడు ఉత్సవాలు జరుకుతాయని పల్నాడు జిల్లా కలెక్టర్ తెలిపారు.కొండవీడు ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తరలి రావాలని కలెక్టర్ కృతిక శుక్లా కోరారు.పర్యాటకుల కోసం హెలీ రైడ్, బోటింగ్, కయాకింగ్ సౌకర్యం కల్పించామన్నారు.సాహస క్రీడలు రాక్ క్లైమ్బింగ్, రాప్లింగ్, జిప్ లైనింగ్ ఏర్పాటు చేశారు.కనువిందు చేయనున్న ఫ్లవర్ షో, లేజర్ షో మరియు సాండ్ ఆర్ట్ షో తిలకించాలన్నారు. పిల్లల కోసం కొండ దిగువన ప్రత్యేక ఎగ్జిబిషన్, రంగుల రాట్నం, ఇతర క్రీడలు ఏర్పాటు చేశారు.ఉదయం 10 నుండి సాయంత్రం 6 వరకు కొండపైన వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.సాయంత్రం 6 నుండి రాత్రి 10 వరకు కొండ దిగువన సాంస్కృతిక వేడుకలు ఏర్పాటు చేశారు.పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పాటలు, నృత్య కళా పోటీలు నిర్వహిస్తున్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ పై విస్తృత అవగాహన కల్పించాలి : సి. ఎస్. విజయానంద్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సి.ఎస్.)కె. విజయానంద్ కు తెలిపారు. ఏపీ సచివాలయంలోని సి ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు,రెవిన్యూ, సర్వే, రవాణా శాఖ ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలలో ప్రజల



సంతృప్తిస్థాయి మల్టీస్పెషాల్టీ ఆసుపత్రి నిర్మాణం తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్ తో సి ఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కార్యక్రమాలను కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ఈ సందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎం.ఎస్.ఎం.ఈ.ల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు,ప్రజలకు అందించే సేవలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు సంబంధిత శాఖల కార్యాలయాలు, దేవాలయాల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలన్నారు, మన మిత్ర యాప్ వాట్సాప్ గవర్నర్ ద్వారా ప్రజలు ప్రభుత్వం నుండి పౌర సేవలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించి ప్రజలు సులభమైన రీతిలో ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు పొందడం వంటి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్స్లో డి.ఆర్.ఓ వి.విశ్వేశ్వరరావు, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ అమృతం,డి సి హెచ్ ఎస్ డా. పాల్ సతీష్,ఆర్డీవో శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ని కలిసిన ఏ.ఎం.సి. ఛైర్మన్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్(బి.ప్రభాకర్)



ఏలూరు జిల్లా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును పోలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్ట రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని చైర్మన్ తెలియజేసారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. నియోజకవర్గంలో 56 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. రైతులకు సకాలంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన తెలియజేశారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పోలవరం నియోజకవర్గంలో జరుగుతున్నాయని తెలియజేశారు. సిసి, బిటి రోడ్లు, డ్రైనేజీలు,మంచినీటి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కూటమి నాయకులు మొడియం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహ విముక్తి రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

గుంటూరు జనవరి 29 :
గాయత్రి వార్తలు

బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా గురువారం ప్రారంభించారు. భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లాలో క్రాఫ్ రూపొందించిన బాల్య వివాహ విముక్తి రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ విముక్తి రథం జిల్లాలోని అన్ని మండలాలలో ప్రజలకు బాల్య వివాహానికి వ్యతిరేకంగా ప్రచారం కల్పించడంలో ఉపయోగపడుతుందని చెప్పారు. తద్వారా ప్రజలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వానికి అధికారులకి సహకరించి 1098, 112 టోల్ ఫ్రీ నంబర్ లకు, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ నెంబరు 100 కు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ



శాఖ పథక సంచాలకులు పి.పి.జి. ప్రసూన చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్ స్టేట్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్.పి. ఫ్రాన్సిస్ తంబీ, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్, రాష్ట్ర ప్రతినిధి జీ. తిరుపతిరావు, సునీల్ కుమార్, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్లు కోలా సమీర్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకయ్య, క్రాఫ్ సిబ్బంది పద్మజ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో గంజాయి వద్దు కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

– సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ భాషా

గాయత్రి వార్తలు



కందుకూరు పట్టణం లోని ఆర్టీసీ బస్ స్టాండ్ నందు గురువారం ప్రకాశం జిల్లా ఎస్ పి వి హర్ష వర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల ప్రకారం, కందుకూరు డిఎస్పీ పర్యవేక్షణలో గంజాయి తీసుకోవడం వల్ల కలుగు నష్టాలను ప్రజలకు తెలియజేయడానికి గంజాయి వద్దు బ్రో అనే కార్యక్రమము ఏర్పాటు చేసి అవగాహన కల్పించి, వారితో ప్రతిజ్ఞ చేయించడమైనది. మరియు గంజాయి త్రాగే వారిని గుర్తించిన, గంజాయి అమ్మే వారి సమాచారం ఉన్న, ఇతర ప్రాంతాలనుండి గంజాయి తీసుకొని వచ్చే వారి వివరాలు తెలిసిన డయల్ 112 గాని లేదా ఎస్ఐ కందుకూరు టౌన్ సెల్. నెంబర్.9121102203, ఎస్ఐ కందుకూరు రూరల్ సెల్: 9121102204, ఎస్ఐ ఉలవపాడు సెల్: 9121102205, సిఐ కందుకూరు సెల్: 9121102202 కు గాని తెలియజేయవలెనని కోరడమైనది. సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. మంచి సమాచారం అయినట్లు అయితే వారికి పారితోషికం కూడా ఇవ్వబడును.ఈ కార్యక్రమంలో లో సిఐ, కందుకూరు, ఎస్సై కందుకూరు మరియు వారి సిబ్బంది, కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మార్కాపురం జిల్లాలో వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి.

గాయత్రి వార్తలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నియమితులైన జిల్లా వినియోగదారుల రక్షణ, కౌన్సిల్ సమావేశాన్ని మార్కాపురం జిల్లాలో నిర్వహించాలని, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ కు, జిల్లాలోని పది వినియోగదారుల సంఘాల ప్రతినిధులను నియమించారు. ఈ కౌన్సిల్ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జనవరి 22వ తేదీన ప్రకాశం జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశం బంగోలులోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అయితే ఆ సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సభ్యులందరిని ఆహ్వానించకుండా, కేవలం ప్రస్తుత ప్రకాశం జిల్లాకు చెందిన ఐదుగురు సభ్యులను మాత్రమే ఆహ్వానించారని, విభజిత ప్రకాశం జిల్లాలోని మార్కాపురం జిల్లా సభ్యులకు సమాచారం అందలేదని వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసును వినియోగదారుల సంఘాల ప్రతినిధులు కలసి వినతి పత్రం అందజేశారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోనే జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని, విభజిత జిల్లాల ప్రకారం సమావేశాలు జరగడం సమంజసమని వారు కోరారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయం పూర్తిగా సిద్ధం కాలేదని తెలిపారు. అలాగే జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థకు జిల్లా సివిల్ సప్లయ్ అధికారిని నియమించినప్పటికీ, ఇంకా పూర్తి స్థాయి కార్యాలయం ఏర్పాటు కాలేదని వివరించారు. ఈ కారణాలతో ఇప్పటివరకు జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించలేకపోయామని చెప్పారు.త్వరలోనే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, గతంలో ప్రకాశం జిల్లాలో నిర్వహించిన విధంగానే వినియోగదారులకు సంబంధించిన సమావేశాలను సంబంధిత అధికారుల సమన్వయంతో నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా పంపిణీ విధానంలో ఏవైనా లోపాలు



ఉన్నట్లయితే తనకు గానీ, జిల్లా సివిల్ సప్లయ్ అధికారికి గానీ ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.మార్కాపురం జిల్లాలో వినియోగదారుల సమస్యలు, ప్రజా పంపిణీ వ్యవస్థలోని లోపాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం అవసరమని, జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహిస్తే ప్రజలకు న్యాయం జరిగే అవకాశముంటుందని వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# తిరుమల లడ్డూ కల్తీకి నిరసనగా కనిగిరిలో సంప్రోక్షణ

హిందూ మత విశ్వాసాలపై దాడి చేసిన నాటి వైసీపీ పాలనను ఖండించిన కూటమి శ్రేణులు

గాయత్రి వార్తలు



వైయస్ఆర్సీపీ పాలనలో తిరుమల శ్రీవారి లడ్డూలో జరిగిన కల్తీ ఘటన హిందూ మత విశ్వాసాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఖండిస్తూ, అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.సుప్రీంకోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తులో నెయ్యి కల్తీ జరిగిందని, అదే నెయ్యితో శ్రీవారి లడ్డూలు తయారు చేసినట్లు బయటపడిందన్నారు. వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలను సడలించి తిరుమల పవిత్రతను భంగం చేశారని విమర్శించారు.ఇప్పటికైనా కల్తీకి బాధ్యులు తమ తప్పు ఒప్పుకుని శ్రీవారిని క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.

# వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నాగరాజు.

గాయత్రి వార్తలు



మార్కాపురం జిల్లా, మీరు ధరించే హెల్మెట్ మీకు రక్షణ కవచంలా పనిచేస్తుందని, కొమరోలు ఎస్సై నాగరాజు వాహనదారులకు స్పష్టం చేశారు. గురువారం కొమరోలు మండల పరిధిలోని అమరావతి--కడప రాష్ట్రీయ రహదారిపై వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం ప్రాణాంతకమని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, కొందరు జీవితాంతం అంగవైకల్యంతో బాధపడే పరిస్థితి కూడా వస్తుందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం వల్ల ప్రమాద తీవ్రత తగ్గి, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.నిబంధనలు పాటించకుండా, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వల్ప నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని వాహనదారులకు సూచించారు.

# తిరుమలలో చేసిన పాపం - అదే వైసీపీకి శాపం:

**- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్(బి.ప్రభాకర్)

తిరుమల తిరుపతి దేవస్థానంలో అత్యంత పవిత్రంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదం విషయంపై గత వైసీపీ ప్రభుత్వంలో కల్తీ నెయ్యి ఉపయోగించారనే అంశంపై ఏర్పాటుచేసిన షిఫ్ట్ తమ చార్జి షీట్ నివేదికలో కల్తీ వాస్తవమే అంటూ ధృవీకరించిన నేపథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో కూటమి నాయకులతో కలిసి "మహా పాపం - కల్తీ నిజం" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ముందుగా స్థానిక ఐటిఐ కళాశాల నుంచి సాయిబాబా ఆలయం వరకు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని పాదయాత్ర





నిర్వహించారు. అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో గత వైసిపి పాలకులు చేసిన అక్రమాలపై నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం సాయిబాబా ఆలయంలో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో పవిత్రమైనటువంటి తిరుమల పుణ్యక్షేత్రంలో కల్తీ నెయ్యి ద్వారా లడ్డూలు తయారుచేసి ఘోర అపచారానికి పాల్పడ్డారు. కాబట్టే ఆ శాపం తగిలి వాళ్లు ఈనాడు అధికారానికి దూరం అయ్యారని అన్నారు. ఈనాటికి వైసిపి దిగజారుడు రాజకీయాలు మానుకోకుండా, బుకాయింపులతో వాస్తవాన్ని మరుగున పెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, గోడల మీద బొమ్మలు వేయించుకొని నా సర్వేయర్లతో పని చేస్తున్నారని చెప్పే జగన్, ప్రభుత్వంలో అధికారులు సిబ్బంది ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వాళ్ళకి పనిచేస్తారనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడటం అతని అవగాహనా రాహిత్యం అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమీ ప్రభుత్వం , నిజాయితీగా నీతివంతమైన పాలనను ప్రజలకు అందిస్తుందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని విచ్చిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. "గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశాం. నాడు మేము చెప్పినట్లు గానే.. నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చింది. వైసీపీ ఐదేళ్ళ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారుచేశారని, చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాల్లో 2019 నుంచి 2024 మధ్య ఐదేళ్లలో రూ. 4.69 కోట్లు జమ కాగా అందులో రూ. 4.64 కోట్లు వివిధ ఖాతాలకు మళ్లించాడని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీగాళ్ళు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ అడిగితే బాగుంటుంది... లేకపోతె వాళ్ళ పాపానికి నిష్కృతి లేదు అని దెందులూరు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల సందడితో ఎమ్మెల్సీ సిపాయి జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, జనవరి 29,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణం నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించి పేదలకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ప్రజాసేవలో ముందుండి పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత

**- ఆర్.ఐ,డీ.టీ, తహశీల్దార్ అన్నీ తానై నడిపిస్తున్న ఎఫ్.ఎ. సి.తహశీల్దార్**
**- ఆర్ అండ్ ఆర్ సమస్యల పరిష్కారంలో ఆలస్యం**
**- మండల కార్యాలయంలో కనిపించని డిప్యూటేషన్ రీసర్వే అధికారి**
**- ఇబ్బందులు పడుతున్న మండలప్రజలు.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్(బి ప్రభాకర్ )

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో భారీగా సిబ్బంది కొరత ఏర్పడింది. రెగ్యులర్ తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దారు పోస్టులు ఉన్న అధికారులు లేరు. ఉన్న ఇద్దరు ఆర్.ఐలు కూడా ఆరు నెలల క్రితమే బదిలీపై వెళ్లారు. ఉన్న ఒక్క కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు ఖాళీ అవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు, ఆన్లైన్ సమస్యలు, ఎలక్షన్లకు సంబంధించిన పనులు నత్త నడకన సాగుతున్నాయి. మండలంలోని 15 పంచాయతీలకు గాను 7గురు మాత్రమే వీఆర్వోలు ఉండగా, వారిలో ఇద్దరు వీఆర్వో లు మాత్రం పనులు చేతకాక నిస్సహాయులుగా పడిఉన్నారు. ఎఫ్.ఎ.సి.తహశీల్దారు గా ఉన్న కె.రమేష్ బాబు చేసేదేమీ లేక.. ఉన్న సిబ్బందితోనే తానూ మమేకమై రేయింబవళ్లు పనులు చేయిస్తున్నారు.

**బహుదూరంలో మండల కార్యాలయం:**

మండల కేంద్రమైన కుక్కునూరులో తహశీల్దార్ కార్యాలయ భవనం ఉండగా, కార్యాలయానికి దాదాపు 35 కిలోమీటర్లకు పైగా దూరంలో రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి. మండలంలోని చివరి గ్రామాలైన నగరం, శ్రీధర నుంచి పనుల నిమిత్తం ప్రజలు మండల కార్యాలయానికి రావాలంటే నానాయాతన పడుతున్నారు. తీరా



వచ్చాక ఒక్కొక్కసారి సిబ్బంది లేక ఈసురోమంటూ వెనుతిరిగి వెళ్లాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తుల పరిష్కారానికి కూడా కంప్యూటర్ ఆపరేటర్ లేక కార్యాలయం ముందు పడికాపులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్.ఐలు, కంప్యూటర్ ఆపరేటర్, సరిపడా వీఆర్వోలు లేక కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఒక్కరోజులో జరగాల్సిన కొన్ని పనులు 4,5 రోజులు పడుతుందని, ఆర్ ఓఆర్ పనులకు కూడా లేక తగినంత సిబ్బంది లేక నెలల తరబడి అవస్థలు పడుతున్నామని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రీ సర్వే అధికారి లేక ఆగిన పెండింగ్ కేసులు:**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. రీ సర్వే అధికారి లేక పరిహారం విషయంలో పెండింగ్,కోర్టు కేసులవంటి సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నామని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం పెద్దలైనా నిర్వాసితులను త్యాగధనులని పొగిడేసి చేతులు దులుపుకొని వెళ్ళిపోతుండగా, ఉన్నతాధికారులైన పట్టించుకుని, తహశీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది కొరత ను తీర్చాలని ముక్తకంఠంగా మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# చింతమనేని, బిషప్‌ల పరస్పర సత్కారం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి ప్రభాకర్)



ఏలూరులోని రోమన్ కతోలిక పీఠాధిపతి బిషప్ డాక్టర్. జయరావ్ పొలిమేరను బిషప్ నివాసంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుష్ప గుచ్చాన్ని అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కతోలిక పీఠం ద్వారా చేస్తున్న ప్రజాసేవలను అభినందించారు. బిషప్ హౌస్ కు విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేనిని ఏలూరు పీఠాధిపతి బిషప్ జయ రావు పొలిమేర తో పాటు పలువురు గురువులు కలిసి సత్కరించారు. ఈ సత్కార సభలో ఫాదర్ బేదంపూడి రాజు, ఫాదర్ బాల, ఫాదర్ మైకేల్ ,ఫాదర్ స్టీవెన్ పాల్గొన్నారు.

# తిరుమల అపచారాలకు ఆధారాలు బయటపడ్డాయి
# వైసీపీపై సుధీర్ రెడ్డి ధ్వజం

**- బురద జల్లే రాజకీయాలు మానుకోండి... లేకపోతే సహించం - సుధీర్ రెడ్డి హెచ్చరిక**

శ్రీకాళహస్తి, జనవరి 29,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో తిరుమల పవిత్రతను ఏ విధంగా మంటగలిపారో నేడు సిట్ దర్యాప్తు మరియు ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టమైందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీసం చుక్క పాలు లేకుండా, రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యితో కోట్లాది శ్రీవారి లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. తమకు అనుకూలమైన కంపెనీలకు టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలను యథేచ్ఛగా మార్చి, సుమారు రూ. 235 కోట్ల స్వామివారి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. 'చిన్న అప్పన్న' వంటి వ్యక్తుల ద్వారా ఐదేళ్లలో రూ. 4.69 కోట్లు వసూలు చేసి అవి ఎవరి ఖాతాలకు మళ్లించారో జగన్‌మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేయకపోతే వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారెందుకు కల్తీ నెయ్యి అంశంపై ఎవరు మాట్లాడకూడదని కోర్టు ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. హిందూ ధర్మంపై, దేవాలయాలపై జరిగిన ఈ అపచారాలకు కాలమే సమాధానం చెబుతుందని, ఇప్పటికైనా కల్తీగాళ్లు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ కోరాలని, లేదంటే ఈ పాపానికి నిష్కృతి లేదని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిపై కూడా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. తాను చేపడుతున్న అభివృద్ధిని తట్టుకోలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం కూడా వారికి నచ్చడం లేదని, ఏదో విధంగా అభివృద్ధికి అడ్డుకట్ట వేయాలని ప్రయత్నించడం






తగదని హెచ్చరించారు.

**- మా నాయకుడి మంచితనమే మీకు శ్రీరామరక్ష**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, ఆ అభివృద్ధిని ఓర్చుకోలేని వైసీపీ ప్రభుత్వం మా నాయకుడి పైన మాపైన బురద జల్లి ప్రజలకు అవాస్తవాలను ప్రాచుర్యం చేస్తున్నారు ప్రస్తుతం తమ చేతులు కట్టేసి ఉన్నాయని, లేకపోతే జరుగుతున్న అన్యాయాలను సహించేవారు కాదని సుధీర్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి వారి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం కూడా చేయలేరని విమర్శిస్తూ, కేవలం జీతం మాత్రమే తీసుకుంటారని అన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై పోరాడాలేరని దుయ్య పట్టారు కానీ మంచి చేస్తున్న నాయకులపై బురద జల్లే ప్రయత్నాలను మాత్రం సహించబోమని ఆయన గట్టిగా హెచ్చరించరు

# ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, జనవరి 29,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్




శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం శ్రీకాళహస్తిలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఒక్కొక్కరి సమస్యను ఎంతో ఓపికగా ఆలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి వీలైన అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, మిగతా అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కారమైన ప్రజలను చిరునవ్వులతో సంతృప్తిగా పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజల సమస్యలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల కష్టాలను త్వరితగతిన పరిష్కరించి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ప్రజలు పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మ చెరువులో భూ ఆక్రమణకు బ్రేక్




శ్రీకాళహస్తి, జనవరి 29,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

అమ్మ చెరువు గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు చర్యలకు దిగారు. శ్రీకాళహస్తి రూరల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 11/1ఎ, 11/1బీలో ఉన్న 1.10 ఎకరాల ప్రభుత్వ భూమిని గురువారం స్వాధీనం చేసుకున్న అధికారులు, అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు చేసిన ఫిర్యాదుతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిలో ఉన్న మామిడి ఫల సాయాన్ని వేలం ద్వారా స్థానికులకు అందించేలా చర్యలు తీసుకోవాలని నాగరాజు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లోకేష్‌తో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.